TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 217 పేజీలు - 08 సోమవారం 30 జూన్ 2025

## జూరాలకు వరద ఉధృతి

● 12 గేట్లు ఎత్తివేత, భారీగా నీటి విడుదల

**తొలి అక్షరం/గద్వాల,జూన్ 29:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టుకు వరద పోటు పెరిగింది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకూ ప్రాజెక్టులోకి 1.50 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చిందని అధికారులు వెల్లడించారు. దీంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం స్పిల్‌వే ద్వారా 1,16,424 క్యూసెక్కులు, పవర్ హౌస్ ద్వారా 25,785 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లను కలుపుకుని మొత్తం 1,43,656 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టు నుంచి బయటకు వెళ్తోంది.(భీమా లిఫ్ట్-Iకు 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, కుడి కాల్వ (ద్వారా 290 క్యూసెక్కులు విడుదల చేశారు.)జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్లు వద్ద ఉంది. మొత్తం నీటినిల్వ 7.279 టీఎంసీలు కాగా, ఇందులో 3.572 టీఎంసీలు జీవ నీటిగా (లైవ్ స్టోరేజ్) ఉంది.





## ఎంఐఎస్‌ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

☛మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కి బాత్' ద్వారా దేశ ప్రజలతో సంభాషించారు. ఇందులో ప్రధాని మోదీ 1971 ఎమర్జెన్సీ పరిస్థితి

మిగతావి 2లో

## ఏపీలో సుపరిపాలన..



- ☛జులై 2 నుంచి ఇంటింటికీ వెళ్దాం : నేతలకు చంద్రబాబు పిలుపు
- ☛మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకం అవ్వాలి
- ☛పనితీరు తప్పకుండా మార్చుకోవాలి
- ☛లేకుంటే అంతే సంగతులు
- ☛ఇక నిత్యం ఎమ్మెల్యేలతో మాట్లాడుతా
- ☛ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తున్నా
- ☛కొందరు బాగానే పని చేస్తున్నారు
- ☛పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు విస్తృత స్థాయి సమావేశం

**తొలి అక్షరం/మంగళగిరి, జూన్ 29:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027లోగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ?12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో

మిగతావి 2లో




## పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

**తొలి అక్షరం/నిజామాబాద్, జూన్ 29:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నేడు లాంచనంగా ప్రారంభించారు.. నేటి మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్ లో ఇందూరుకి వచ్చారు. అనంతరం పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే పసుపు బోర్డు కార్యా లయంలో ఏర్పా టు చేసిన పసు పు ఉత్పత్తులను పరిశీలించారు.

మిగతావి 2లో

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి

మిగతావి 2లో



## కెసిఆర్, కెటిఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 29:** రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై విరుచుకుపడ్డారు. వీరిద్దరికి తెలియకుండా

మిగతావి 2లో

## ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

- ముగ్గురు మృతి



**తొలి అక్షరం/ఒడిశా జూన్ 29:-** పూరి జగన్నాథ రథయాత్రలో విషాదం చోటు చేసుకుంది. తొక్కిసలాట జరిగి ముగ్గురు భక్తులు మృతి చెందారు. ఆదివారం (జూన్ 29) తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో మూడు రథాలు గుండిచా ఆలయం దగ్గరకు చేరుకున్నాయి. ఈ సమయంలో రథాలపై ఉన్న దేవతల దర్శనం భక్తులు పోటెత్తారు.

మిగతావి 2లో

## పసుపు బోర్డుపై హై డ్రామా..

☛అమిత్ షా వ్యాఖ్యలపై.. కేటీఆర్ కౌంటర్ ☛బీజేపీ - కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు ☛బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక కుట్రలు ☛ఆరోపణలే కాదు.. విచారణ జరిపించండి



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 29:** నిజామాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంగా మారిందని చెప్పే అమిత్ షా, ఆ ఆరోపణలపై విచారణకు ఎందుకు ఆదేశించటం లేదని ప్రశ్నించారు.**సీబీఐ, ఈడీ విచారణకు ఏం అడ్డు వస్తోంది..** "దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఉన్నాయి కదా? అవినీతిపై విచారణ జరిపించడానికి ఏం అడ్డొస్తుంది? ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీకి కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ. ఇదే కమ్మక్కు రాజకీయాలతో రేవంత్ వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా?" అంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌ను ఒంటరిగా

మిగతావి 2లో

## వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు!




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణ హైకోర్టు వివాహ హామీలపై ఒక సంచలనాత్మక తీర్పు ఇచ్చింది. పెళ్లి చేసుకుం టానని మాట ఇచ్చి, తరువాత ఆ హామీని నెరవే ర్చకపోవడాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చక పోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని హైకోర్టు తెలిపింది. హైదరాబాద్‌కు చెందిన కర్మన్‌ఘాట్ నివాసి రాజాపురం జీవన్ రెడ్డిపై (కరకల్ల పద్మినీరెడ్డి అనే మహిళ ఫిర్యాదు చేయగా) 2019లో మోసం కేసు నమోదైంది. జీవన్ రెడ్డి తన తల్లిదండ్రుల అనుమతితో ఆమెను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి, ఆ తర్వాత మాట తప్పాడనే ఆరోపణపై కేసు నమోదైంది.

మిగతావి 2లో



## ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

**తొలి అక్షరం/విజయవాడ జూన్ 29:** ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రాష్ట్రం లో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి

మిగతావి 2లో

## వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం






## నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?

# ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

(మొదటి పేజీ తరువాయి)

గురించి మాట్లాడారు. ఆ యుగం ఎలా ఉండేదో మీరు ఊహించలేరని ప్రధాని అన్నారు.అత్యవసర పరిస్థితి విధించిన వారు మన రాజ్యాంగాన్ని హత్య చేయడమే కాకుండా న్యాయవ్యవస్థను కూడా తమ బానిసగా ఉంచుకోవాలని అనుకున్నారని ఆరోపించారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలు చాలా బాధలు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇది ఎప్పటికీ మరచిపోలేని చీకటి సత్యమని ప్రధాని మోదీ అన్నారు. ఆ సమయంలో దేశ తొలి కాంగ్రెసేతర ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగం క్లిప్పు ఆయన పంచుకున్నారు.**ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్టు చేయవచ్చు...** అత్యవసర పరిస్థితి కాలంలో ఎవరినైనా ఎంఐఎస్ఏ కింద అరెస్టు చేయవచ్చని ప్రధాని మోదీ అన్నారు. దీని కింద లక్షలాది మందిని అరెస్టు చేశారని, వారు అనేక రకాల హింసలను భరించాల్సి వచ్చిందని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణగా రాజకీయ నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్ను కూడా ప్రభుత్వం అరెస్టు చేసి గొలుసులతో బంధించిందని గుర్తు చేశారు. ఆయనకు అనేక రకాల కఠినమైన హింసలు విధించా రని తెలిపారు. ఇదంతా జరిగిన తర్వాత కూడా భారత ప్రజలు వాటికి తలవంచలేదని, ప్రజాస్వామ్యం విషయంలో రాజీపడలేదని ప్రధాని మోదీ అన్నారు. అత్యవసర పరిస్థితి విధించిన వారు ఓడిపోయారని, ప్రజలు గెలిచారని తెలిపారు.ఎంఐఎస్ఏ పూర్తి రూపం అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం. ఈ చట్టాన్ని 1971లో అత్యవసర పరిస్థితి సమయంలో పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వానికి నోటీసు లేకుండా ఏ వ్యక్తినైనా అరెస్టు చేసే హక్కు ఉంది. అత్యవసర పరిస్థితి సమయంలో ఈ చట్టం విస్తృతంగా ఉపయోగించబడింది.

# పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అలానే కంఠేశ్వర్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ విగ్రహాన్ని ఆయన అవిష్కరించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే రైతు సభలో పాల్గొని అమిత్ షా పాల్గొన్నారు.కాగా, జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పసుపు రైతుల ఏళ్ల నాటి కల నేడు ఫలించింది. పసుపు మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని, జాతీయ బోర్డు ఏర్పాటు చేయాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు ఎన్నో పోరాటాలు చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 176 మంది రైతులు నామినేషన్లు దాఖలు చేసి నిరసన వ్యక్తం చేయడం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఆ సమయంలో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రం తాజాగా దాన్ని నెరవేర్చింది.

# పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు. **ఇతర నియామకాల్లో:** కరీంనగర్ – నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే), జహీరాబాద్ – బండి రమేష్, పెద్దపల్లి – గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ – బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ), మెదక్ – ఆలం ఖాన్, మల్కాజ్‌గిరి – భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ), భోనగిరి – కోమటిరెడ్డి వినయ్ రెడ్డి, వరంగల్ – చిట్ల సత్యనారాయణ, మహబూబ్‌బాద్ – పొట్ల నాగేశ్వర్ రావు, ఖమ్మం – శ్రావణ్ కుమార్ రెడ్డి, చేవెళ్ల – బొంతు రామ్మోహన్, మహబూబ్‌నగర్ – ఎం. వేణు గౌడ్, సికింద్రాబాద్ – హనుమండ్ల జాన్సీరెడ్డి, హైదరాబాద్ – చిన్నపాటల సంగమేశ్వర్, నాగర్ కర్నూల్ – కొండేటి మల్లయ్య, నల్గొండ – నమిడ్ల శ్రీనివాస్ ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

# కెసిఆర్, కెటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశమే లేదని ఆయన అన్నారు. ఓ మీడియా ఛానెల్‌పై బిఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. సినీతారల ఫోన్లు ట్యాపింగ్ చేయడం ద్వారా వాళ్ల కుటుంబాల్లో చిచ్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ తారలు, జడ్జిలు, మహిళ నేతల ఫోన్లు ట్యాపింగ్ జరిగాయని ఆరోపించారు. వాళ్ల టార్గెట్ రాజకీయ నేతలు అయితే.. వాళ్ల ఇంట్లో ఉన్న మహిళల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశఆరని ప్రశ్నించారు. ఈ విషయంలో ఏదైనా అభ్యంతరం ఉంటే న్యాయపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు.




# ఏపీలో సపరిపాలన..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. **జులై 2 నుంచి ఇంటింటికి వెళ్దాం..** ప్రజలు ఇచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ప్రజలను సం తృప్తి పరుస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఎక్కువగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో విజయం కోసం నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకున్నామని, సుపరిపాలనకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకోలేకపోవటం మనకున్న లోపమని, 2014..-19 మధ్య అభివృద్ధి పరుగులు పెట్టిందని చెప్పుకోవటంలో విఫలమయ్యామన్నారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చెప్పేందుకే జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన దాదాపు 75 పథకాలు పునరుద్ధరించామన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా చేపట్టిన ప్రయాణంలో సమస్యలకు భయపడట్లేదని వివరించారు. ఏడాదిలో తొలి అడుగు మాత్రమే వేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని సీఎం చంద్రబాబు నేతలకు వివరించారు. . పింఛన్ల పెంపు, పంటలకు గిట్టుబాటు ధర, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు, వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి సహకరిస్తోందని చంద్రబాబు చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు చెప్పారు. **పని తీరు మార్చుకోండి** తాను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి, నేతల పనితీరుపై సమాచారం తెప్పించుకుంటున్నానని, అనేక మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని సర్వేలను విశ్లేషించి.. వాస్తవాలను బేరీజు వేస్తున్నానన్నారు. ఎమ్మెల్యేలతో శనివారం నుంచి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నాని, రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. తాను చెప్పాల్సింది ఎమ్మెల్యేలకు చెబుతున్నానని, ఎమ్మెల్యేల పనితీరు మారాలని తేల్చి చెప్పారు. పనితీరు మార్చుకుంటే బాగుంటుందని లేకపోతే ఇక అంతే సంగతులని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.**కొందరు ఎంతో పని చేస్తారు..** కానీ..ఎంత పని చేశామనే అంశంతోపాటు.. ఎలా చేస్తున్నామనేది కూడా కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొందరు ఎంతో పని చేస్తారు.. కానీ మంచి పేరు రాదని.. ఇంకొందరు పెద్దగా పని చేయకున్నా.. ప్రజల్లో మంచి పేరు ఉంటుందని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు.. మళ్లీ మళ్లీ గెలవాలని, ఆ దిశగా ఆలోచన చేస్తున్నానని చెప్పారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ అదే తరహాలో ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించారు. వారసత్వం ఉంది, వారసులకు హ్యాండ్ హోల్డింగ్ ఇస్తాం, కానీ దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాళ్ల మీదే ఉంటుందన్నారు. ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకుందామని, మన ప్రవర్తనలో ఏమైనా తప్పులుంటే సరి చేసుకుందామన్నారు. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలను మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రజా విశ్వాసాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పసుప్పు బోర్డుపై హై డ్రామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కోలేక, రేవంత్ రెడ్డిని బీజేపీ పావుగా వాడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.**ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలు ఏమయ్యాయి..**మునుపటి ప్రసంగాలను గుర్తు చేస్తూ, "దేశ ప్రధాని మోదీ గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి 'ఆర్.ఆర్. టాక్స్' పేరిట ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని స్వయంగా ఆరోపించారు. కానీ దర్యాప్తుకు మాత్రం ఇప్పటివరకు ఆదేశించలేదు. ఎందుకు?" అని సూటిగా ప్రశ్నించారు. అదే సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంగా చర్యలు తీసుకోవడంలో విఫలమవడం పై విరుచుకుపడ్డారు. "పట్టపగలే ప్రజల సొమ్మును లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్నట్టు మీరు చెబుతున్నారంటే, ఆ అక్రమాలను అడ్డుకునే బాధ్యత కేంద్రానికి లేదు అనుకోవాలా? మాటలకే పరిమితం కాక, చర్యలెందుకు ఉండవు?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.**కాళేశ్వరంపై బురదజల్లడం దురదృష్టకరం** కాళేశ్వరం నిర్మాణంపై బురద జల్లడం దురదృష్టకరమని, అదే ప్రాజెక్టు వల్లే తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. "ఇది రైతుల కృషి, నీటి పరిపాలన విజయానికి నిదర్శనం. దీనిపై విమర్శలు చేసేవాళ్లు రైతులను అవమానించడమే" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం దారుణమని కేటీఆర్ ఆరోపించారు. ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి విద్యా సంస్థలు మంజూరు చేయకుండా అన్యాయంగా ప్రవర్తిస్తున్న కేంద్రాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. **పసుపు బోర్డుపై హై డ్రామా..** పసుపు బోర్డు విషయంలో కేంద్రం తీరుపైనా ఆయన మండిపడ్డారు. "ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా ?" అని ప్రశ్నించారు.అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?.. ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి ?**బనకచర్ల పేరుతో గోదావరి హక్కులపై దాడి..** ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం పేరుతో చేపట్టి, గోదావరిపై తెలంగాణ హక్కులను కాలరాయడం తగదన్నారు. విభజన చట్టం ప్రకారం బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని, హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేయడాన్ని తెలంగాణ ప్రజలపై ద్రోహంగా అభివర్ణించారు.**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. ఉపాధికి పెను ముప్పు...** కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రైవేటీకరణకు దారితీసే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువతకు భరోసా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. "ప్రాజెక్ట్ పెడుతున్నాం అని చెప్పి, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకు అప్పగించాలంటే, అది ఉపాధికి భరోసా కాదు.. మోసం," అని విమర్శించారు."కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీజేపీ తెలంగాణ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఇది నాలుగు కోట్ల ప్రజలకు తెలుసు. అటువంటి పార్టీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి రావడం లేదు.. రాలేదు కూడా," అంటూ కేటీఆర్ ఆగ్రహం వెల్లగక్కారు.

# వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు !

(మొదటి పేజీ తరువాయి)

**హైకోర్టు తుది తీర్పు:**అయితే, ఈ కేసును విచారించిన జస్టిస్ ఎన్. తుకారాంజీ, పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని తెలిపింది. ఆ హామీ ఇచ్చే సమయంలోనే ఆ వ్యక్తికి మోసం చేయాలనే ఉద్దేశం ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లైతే మాత్రమే – క్రిమినల్ కేసు కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసులో అలాంటి ఆధారాలు లేనందున, ఫిర్యాదు మోసం కేసుగా పరిగణించదగదని తీర్పు ఇచ్చి కేసును కొట్టివేసింది.

# ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ అని విమర్శించారు. ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదన్నారు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయని.. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్ల కోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయలేదని.. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనమన్నారు. అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు అని ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

# పూర్ణచందర్‌నాయక్ నాతో అసభ్యంగా ప్రవర్తించేవాడు

● స్వేచ్ఛ కూతురు సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్ జూన్ 29:–** ప్రముఖ టీవీ యాంకర్, జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య కథనం అందరినీ కలచివేసింది. చలాకీగా, ధైర్యంగా కనిపించే ఆమె ఇలా అనూహ్యంగా జీవితాన్ని ముగించుకుంటారని ఎవ్వరూ ఊహించలేకపోయారు. అయితే ఈ విషాద ఘటన వెనుక గల అసలు కారణాలపై ఇప్పుడు ఆమె కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వేచ్ఛ కుమార్తె అరణ్య, ఆమె తండ్రి శంకర్ మీడియాతో మాట్లాడారు. అరణ్య ఎన్టీవీతో చెప్పిన వివరాల ప్రకారం.. పూర్ణచందర్ నాయక్ గత మూడేళ్లుగా తమ తల్లి స్వేచ్ఛను వెంటాడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపించింది. తనపై కూడా అతడి ప్రవర్తన అసభ్యంగా ఉండేదని, కష్టమైన రీతిలో శారీరకంగా హద్దులు దాటి ప్రవర్తించేవాడని చెప్పింది. పూర్ణచందర్ నాయక్ ఎప్పుడూ ఆమెను తల్లి దగ్గరకు వెళ్లనివ్వకుండా అడ్డుపడేవాడని, తమ తల్లి మానసికంగా బాగా కుంగిపోయిందని తెలిపింది.ఇటీవల పూర్ణచందర్ ఇంట్లో జరిగిన ఓ ఫంక్షన్‌కు స్వేచ్ఛను ఆహ్వానించకపోవడంపై తీవ్ర మనస్తాపానికి గురయ్యారంటూ వివరించింది. ఆ ఘటన తర్వాత ఇద్దరి మధ్య గొడవలు తారాస్థాయికి చేరాయని, తల్లి ఈ సంబంధాన్ని ఇకపై కొనసాగించనని స్పష్టంగా చెప్పినట్లు అరణ్య వెల్లడించింది. తల్లికి ఆత్మహత్యకు బాధ, వేదన కలిగించిన వ్యక్తిగా పూర్ణచందర్ నాయక్‌ను ఆరోపిస్తూ ఆమె కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది తండ్రి శంకర్ కూడా ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. తన కుమార్తె స్వేచ్ఛ మానసికంగా తీవ్ర వేదనకు గురై, చివరకు జీవితాన్ని ముగించుకుందని చెప్పారు. గతంలో స్వేచ్ఛను పూర్ణచందర్ తాను పెళ్లి చేసుకుంటానని భరోసా ఇచ్చి, తర్వాత మోసం చేశాడని పేర్కొన్నారు. అదే రోజున ఆమె పూర్ణచందర్‌తో ఇక సంబంధం కొనసాగించలేనని తేల్చిచెప్పిందని వివరించారు.ఇక పూర్ణచందర్ గతంలోనూ ఎన్నో మహిళలను మోసగించాడని, తమ వద్ద కొన్ని ఆధారాలున్నాయని ఆయన తెలిపారు. తన మనవరాలిపై కూడా అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, పూర్ణచందర్ నాయక్‌ను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో మరే యువతి జీవితాన్ని అతడు నాశనం చేయకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. అ తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృత్యువాత పడ్డారు. పూరి జగన్నథ రథయాత్రలో తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించడం పట్ల ఒడిశా మంత్రి పృధ్విరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. పూరీలో ఏటా జరిగే జగన్నాథ రథయాత్రకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిలను రథాలలో ఊరేగిస్తూ గుండిచా ఆలయానికి తీసుకెళ్లే ఈ ఉత్సవం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యత గల ఉత్సవంగా భావిస్తారు. అందుకే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. కాగా ఈ తొక్కిసలాటలో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్ జూన్ 29:–** తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల పాలు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివారం పొన్నం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇలానే చేస్తే బిఆర్ఎస్ ను ప్రజలు కనుమరుగు చేయడం ఖాయమని హెచ్చరించారు. బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో దోస్తీ చేస్తూ గల్లీలో కుస్తీలు పడుతున్నాయని పొన్నం చురకలంటించారు. ప్రభుత్వ ఉద్యోగులను బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టడం సరికాదని విమర్శించారు. గతంలో ఉద్యోగుల కోసం బిఆర్ఎస్ ఏమీ చేయలేదన్నారు.మినిస్టర్ క్వార్టర్స్ లో గోపాల మిత్రలతో కలిసి పొన్నం ప్రభాకకర్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని పొన్న ప్రభాకర్ కలిశారు. గోపాల మిత్రల సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. రాష్ట్రంలో పశు పోషణ పశు సంపదకు గోపాల మిత్రలు కృషి చేస్తున్నారని వాకిటికి పొన్నం వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి గోపాల మిత్రలు సమస్యలు పరిష్కారం చేస్తామన్న వాకిటి హామీ ఇవ్వడం జరిగింది.

# నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?




**తొలి అక్షరం/హైదరాబాద్ జూన్ 29:–**భారీ వర్షపాతం కారణంగా ప్రయివేట్ పాఠశాలలో చిక్కుకున్న సుమారు 162మంది విద్యార్థులను పోలీసులు రక్షించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జార?ండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. శనివారం భారీవర్షం కారణంగా లవ్‌కుష్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నీట మునిగింది. 162 మంది విద్యార్థులు పాఠశాలలో చిక్కుకుపోయారని, వారంతా రాత్రంతా భవనంలోనే ఉండిపోయారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భవనం పైకప్పుపైకి చేరి సహాయం కోసం అర్థించారు. ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తుల సహాయంతో విద్యార్థులను ఒక్కొక్కరిగా రక్షించామని పోలీస్ సూపరింటెండెంట్ (గ్రామీణ) రిషభ్‌గార్గ్

# ఏడుపాయలలో కారు బోల్తా ఒకరు మృతి




**తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 29:** కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మైనర్ యువతి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...హైద్రాబాద్ లోని బేగంపేటకు చెందిన కొత్తూరి ప్రతిమా(17) ఇంటర్ పూర్తి చేసింది.గత కొంతకాలంగా ఫతేనగర్ ప్రాంతానికి చెందిన గొల్ల చింటూ (17)అనే మైనర్ యువకుడు ప్రతిమను ప్రేమిస్తున్నానని వేధిస్తున్నాడు.ఈ విషయంలో ఇది వరకు రెండు మూడుసార్లు ప్రతిమ కుటుంబీకులు అతన్ని మందలించారు.అయినా తీరు మారలేదు.ఈ క్రమంలో శనివారం ప్రతిమ ఇంట్లో వారికి చెప్పకుండా ఇంట్లో నుండి బయటకు వెళ్లింది.చింటూతో పాటు అతని స్నేహితులు మనోహర్, శివకుమార్ లు కలిసి శనివారం రాత్రి ఏడుపాయలకు ఇన్నోవా కారులో బయలుదేరారు.చింటూ కారు నడుపుతుండగా ప్రతిమతో పాటు మిగిలిన వారు వెనక కూర్చున్నారు.రాత్రి సమయంలో ఏడుపాయలకు చేరుకున్నారు.అర్ధరాత్రి 2గంటల సమయంలో ఆకలి వేస్తుందని భోజనం చేయడానికి పోతంశెట్టిపల్లి వైపు వెళ్తుండగా బస్టాండు సమీపంలోకి రాగానే కారు అతివేగంతో డివైడర్ ను ఢీ కొట్టడంతో పల్టీలు కొట్టి బోల్తా పడింది.అటుగా వెళ్లిన వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను 108లో ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి ప్రతిమ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.చింటూ, మనోహర్, శివకుమార్ లకు స్వల్పగాయాలయ్యాయి.ఇంట్లో తెలియకుండా తన కూతురిని తీసుకువచ్చి ఆమె మృతికి కారణమైన మైనర్ గొల్ల చింటూపై చర్యలు తీసుకోవాలని ప్రతిమ తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం సాధించేవరకు పోరాటం సాగిద్దాం రండి

- రెబ్బసు రాములు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** రామన్నపేట నియోజకవర్గం గత 2008లో డిలిమిటేషన్ కమిటీ రద్దు చేయడం జరిగినది, కేంద్ర ప్రభుత్వం డెలిమిటేషన్ కమిటీ 2026 లో తిరిగి నియోజవర్గాల పునర్విభజన జరుగుతున్న సందర్భంగా మన రామన్నపేట నియోజవర్గం ప్రకటించే వరకు మనం అందరి సహకారంతో మనం అందరం కలిసి ముందుకు సాగుదామని రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం ఎల్లుండి జూలై ఒకటి మంగళవారం రోజు రామన్నపేట పట్టణంలో మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ ఉప్పలమ్మ గుడిలో జరిగే సమావేశానికి వివిధ పార్టీల అధ్యక్షులు,కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ వృత్తి సంఘాల నాయకులు మండలంలోని మహిళా సంఘాల నాయకురాల్లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కవులు, కళాకారులు, మేధావులు,విద్యావంతులు, రిటైర్డ్ ఆఫీసర్లు అందరం సమావేశంలో పాల్గొని చర్చించి ముందుకు పోవడానికి ఎజెండా రూపొందిద్దామని మలి దశ తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రికా ప్రకటనలో కోరారు.

# దాచారం గ్రామంలో 123వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్29:** మన్ కీ బాత్' 123వ కార్యక్రమంలో మన ప్రధాని నరేంద్ర మోడీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈసారి ప్రపంచంలో చాలా ప్రదేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. వాటిలో తెలంగాణలో 3000 మంది దివ్యాంగులు యోగా క్యాంప్ నిర్వహించడం చాలా ఆకట్టుకుందని మోదీ అన్నారు. అలాగే ఈసారి యోగా దినోత్సవం థీమ్(One Earth - One Health)వసుధైవ కుటుంబకానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు.మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామ 31వ బూత్లో వీక్షించడం జరిగింది. అనంతరం గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఉచిత రేషన్ సన్నబియ్యంలో ఫోర్ట్ ఫైడ్ విటమిన్లతో కూడిన బియ్యంతో చింతల నర్సిరెడ్డి ఇంట్లో సాహపంతి భోజనం చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా జమ్ము రమేష్, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ , అండెం సుధాకర్ రెడ్డి, చింతల నర్సిరెడ్డి, ఎన్ఆర్ఐ భీముడి తిరుమలరెడ్డి,మారుపాక రాజు, నరేందర్, చరణ్ ,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ దొడ్డ మోహన్ రావు దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించిన తొర్ర విష్ణు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 29:** జూబ్లీహిల్స్ లో ప్రముఖ పారిశ్రామిక వేత్త , దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావు దశదిన కర్మలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు హాజరై డాక్టర్ దొడ్డ మోహన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త , దాత డాక్టర్ దొడ్డ మోహన్ రావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు . మనుషుల్లో దేవుడు మా మోహన్ రావు సార్ అని ఆయన జీవితం ఒక సువర్ణ అధ్యాయం అని ఎంతోమందికి రెండు చేతుల సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని దేవాలయాలకు , తను నమ్ముకున్న వారికి లెక్క లేనన్ని దానాలు ధర్మాలు చేసిన అభినవ దాన కర్ణుడు మా డాక్టర్ మోహన్ రావు అని అలాంటి మంచి మనసున్న మారాజు ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, మహేష్ ,రమేష్, తదితరులు పాల్గొన్నారు .

# శాకాంబరి రూపంలో దర్శనమిచ్చిన వనదుర్గ మాత



**తొలి అక్షరం/పాపన్నపేట, జూన్ 29:** ఆషాఢ మాసం మొదటి ఆదివారం పురస్కరించుకోని ఏడుపాయల వనదుర్గ భవాని మాతను శాకాంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా రకరకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరి మాతగా ప్రత్యేక తరహాలో చూపర్లను ఆకర్షించే విధంగా అలంకరించారు. ఆషాడ మాసం పుస్కరించుకుని ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. సుధీర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మాంజీరా నదిలో వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్యాం, బ్రహ్మాచారి, బత్తిని రాజు, నర్సింహులు, వరుణాచారి, నరేష్, దీపక్, తదితరులు ఏర్పాట్లు చేయగా వేదపండితులు శంకరశర్మ, పార్థీవ శర్మ, రాము శర్మ, నాగరాజు శర్మ, తదితరులు పూజలు నిర్వహించారు. ఏడుపాయల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు.

# రెక్కాడితే డొక్కాడది- కులవృత్తే మా జీవనోపాధి: మానుపాటి పెంటయ్య






**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** కల విద్యలు ఎన్ని యైనను కులవిద్యకు సాటి రాదు గువ్వల చెన్న ఆనాటి పెద్దల వాక్కు నిజమే..కులవృత్తి చేసిన వారు ఎప్పుడు చెడిపోలేదు. నా వృత్తిలో నాకు సంతృప్తి..అంటూ కులవృత్తితో బుట్టలు అల్లుతున్న మానుపాటి పెంటయ్య వారి కుటుంబ సభ్యులు అడవిలోకి వెళ్లి ఈత చెట్ల ద్వారా వాటి కాడలను తీసుకొని వచ్చి వాటిని నానేసిన తర్వాత వివిధ రకాల బుట్టలను అలంకరణ వస్తువులు ఏర్పాటు చేసుకోవడానికి బుట్టలు తట్టలు తయారు చేస్తూ హైదరాబాద్ ప్రాంతానికి తరలించడం ద్వారా వీటిని పండ్ల పూల ఇతర వస్తువులు పొందుపరచుకోవడంలో హైదరాబాద్ ప్రాంతవాసులు ముందు వరుసలో ఉంటున్నారు.వాస్తవానికి నాడు గ్రామాల్లో కోళ్లను కమ్ముకోవడానికి మేకలను గొర్రెలను వాటి పిల్లలను ఇంటి చుట్టూ తడికల రూపంలో బండి ఎడ్లకు తడకల రూపంలో పెళ్లి పందిరిలో ఉపయోగించేవారు నేడు ప్లాస్టిక్ భూతం వీరి కులవృత్తిపై దెబ్బతీసింది ప్రభుత్వం నేటికైనా కులవృత్తిదారులను గుర్తించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేసి ఈత చెట్ల ద్వారా అల్లిన బుట్టలను తట్టలను ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి జీవనోపాధి కల్పించాలని వారు ఆవేదన వ్యక్తపరిచారు.వాస్తవానికి ఈ తట్టలలో గతంలో వడ్లు వేయడం ద్వారా శరీరానికి కావలసిన మంచి బ్యాక్టీరియ ఈత చెట్టు కట్టల ద్వారా లభిస్తుంది.క్యాన్సర్ ను నయం చేసే గుణం ఈతకట్టేకు ఉంటుంది కావున ఆనాటి పెద్దలు ఈత చెట్టు ద్వారా అల్లిన గుమ్ములలో వడ్లు పోసేవారువారి యొక్క ఆరోగ్య రహస్యాన్ని గుమ్ములలో ఉంచుకునేవారు నేడు ప్లాస్టిక్ సంచుల్లో బియ్యం ఉంచడం ద్వారా గోనెసంచి బదులు ప్లాస్టిక్ సంచుల్లో ఉంచడం ద్వారా ఆ ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో నెగటివ్ బ్యాక్టీరియా ఉత్పత్తి వివిధ రకాల దీర్ఘకాలిక డిసార్డర్ కు దారితీస్తుంది ప్రతి నిత్యం ప్లాస్టిక్ మయం..ప్లాస్టిక్ ద్వారా క్యాన్సర్ వ్యాదులు వచ్చే అవకాశాలు ఉన్నాయని రోజు వింటున్నాం.పెద్దల మాట చద్ది అన్నం మూట కావున ప్రజలు నేటికైనా ఈత కట్టలు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేసి వారికి ఉపాధి కల్పించి మన యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నువ్వు నేను మనం,మనం మనం కలిస్తే జనం,జనం జనం కలిస్తే ప్లాస్టిక్ ని రూపుమాపే ప్రయత్నం చేయవచ్చనే ఆవేదన వ్యక్తం చేశారు.

# వాటర్ ప్లాంట్ పునఃనిర్మాణం చేసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని కాల్వపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్ పున:నిర్మాణం చేసి ఆదివారం రోజు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయలు వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి.ఆత్మకూరు మండలం కాల్వపల్లి గ్రామ ప్రజలు మాకు మంచి నీటి శుది కేంద్రం( వాటర్ ప్లాంట్) ఏర్పాటు చేయాలిని కొరగానే 2019లో కాల్వపల్లి గ్రామానికి నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి అప్పుడు ప్రారంభించి మళ్ళీ ఇప్పుడు ఫిల్టర్ ఉపయోగంలో లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు సంజీవరెడ్డిని ఫిల్టర్ బాగుచేపియండి అని అడగా గానే ఫిల్టర్ బాగు చేయించి ఆదివారం రోజు ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చేతులమీదుగా వాటర్ ఫిల్టర్ ను పారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుజల ప్రధాత, పేదల పెన్నిధి, వై ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడానికి చాలా గ్రామాలకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బంది పడకూడదని ప్రజలు కోరిన ప్రతి గ్రామంలో మంచి నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసాను అన్ని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నావంతు సహాయం చేస్తూన్నాను ఇంకా మును ముందు కూడా మంచి సేవ కార్యక్రమాలు చేపడతాని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నీర్నెముల బాటసారులకు తప్పని బాధలు

- ఈ పాపం కంకర మిషన్ వారిదా?
- ట్రాక్టర్ వారిదా పని చేయించుకునే కాంట్రాక్టర్ దా?
- బాధ్యత మరిచిన అధికారులదా?
- ప్రశ్నించని ప్రజలదా?






**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** నీర్నముల గ్రామ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నకంకర నీర్నముల నుంచి రామన్నపేట రోడ్డు మార్గంలో రోజు ఇదే పరిస్థితి అసలే రోడ్లు అంతంత మాత్రం వర్షం వచ్చిందంటే వర్షం నీళ్ళు నిలిచి ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ఈ రోడ్డు గుండా లక్ష్మాపురం వేములకొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు ప్రతిరోజు భక్తులు ఈ రోడ్డు గుండా వెళుతుంటారు వస్తుంటారు ఇలాంటి నిత్యం ప్రయాణికులతో బిజీగా ఉండే రోడ్డు మీద కంకర రోడ్డుపై పోస్తే ఎంత నిర్లక్ష్యమా.! బైకు స్కిడ్ అయి జరగరానిది జరిగితే ఎవరు దీనికి బాధ్యులు అనేదే ఇక్కడ ప్రశ్నార్థకం? కాబట్టి ఇట్టి విషయంపై అధికారులు వెంటనే స్పందించి పట్టించుకోని ప్రజలకు హాని తల పడకుండా చూడాలని నీర్నముల గ్రామ ప్రజలు, పెద్దలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వి.ఎచ్.పి-కమిటీలతో హిందు సంఘాల బలోపేతం




**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్ 29:** ప్రతి గ్రామంలో విహెచ్పి, బజరంగ్దళ్, హిందూ వాహిని, దుర్గవాహిని, మాతృ శక్తి సంఘం ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా వి.హెచ్.పి. ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రతాప్ సూచించారు . ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడ హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో వి.ఎచ్.పి. కమిటీ ఏర్పాటు చేయాలిలని, జిల్లాలో ప్రతి ప్రఖండాలు పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మ్యాదరి మాధవ్, శివ, అనిల్, శివకుమార్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రో.మద్ది దివాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ రొటేరియన్ మద్ది దివాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారి కార్యాలయంలో ఆదివారం రోజున శాలువాతో సత్కారించి,కేక్ కట్ చేసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామాజికవేత్త బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

## మృతుడు బుషిపాక వినోద్ కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్లో అనారోగ్యంతో మృతి చెందిన బుశిపాక వినోద్ కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్వీ మండల కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్ చేతులమీదుగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జిట్ట నాగరాజు,మందుల మహేష్,జిట్ట సాయికుమార్,గడ్డం సోమనర్సయ్య, దాసరి నవీన్ కుమార్,గడ్డం వెంకన్న,బుషిపాక సతీష్,గజ్జెల్లి మల్లికార్జున్, బుషిపాక సాయి, పాల్గొన్నారు.

## బాల మల్లేష్ కూతురు ఫంక్షన్‌లో పాల్గొన్న గొంగిడి,కల్లూరి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్29:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో లక్ష్మి నరసింహ ఫక్షన్ హాల్లో సైదాపురం గ్రామానికి చెందిన గంధమల బాలమల్లెష్ కూతురు సారి ఫంక్షన్ లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రేఖ బుగ్గయ్య మృతి చాలా బాధాకరం

**- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** రామన్నపేటలోని జనంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య తండ్రి రేఖ బుగ్గయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రేఖ యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బుగ్గయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న క్యామ మల్లేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ ఆదివారం రోజున తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మెంధె సురేష్ యాదవ్ కుమార్తె మరియు కుమారుడు ప్రవలిక హర్షిత్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించినారు.

## మెదక్ ఎంపి రఘునందన్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**తొలి అక్షరం/సంగారెడ్డి ,జూన్ 29:** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో ఎంపీ రఘునందన్ రావును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి కృపతో త్వరితగతిన కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.

## జూలై7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకోవాలి

- **జూలై 7న ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలి**
- **ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం సింగారం గ్రామంలో మాదిగ కులస్తులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఆత్మగౌరవ పథాక మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్లు అలుపెరుగనిపోరాటంలో న్యాయం , ధర్మం మాదిగల పక్షాన ఉన్నది కనుకనే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను ప్రతి శాఖ అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 7 న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,మండల సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,మందుల విజయ్ మాదిగ,గట్టు రాములు మాదిగ, మందుల ఇసాక్ మాదిగ, మందుల కృష్ణ మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ,మహిపాల్ మాదిగ, కరుణాకర్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, దినేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, వీరయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగూడెం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఆదివారం రోజున చెక్కిళ్ళ రమేష్ డెకరేషన్ తండ్రి పరశు రాములు ఈ మధ్యకాలంలో తాటి చెట్టు నుంచి జారి కింద పడడం వలన చేయికి ఫ్యాక్చర్ కాగ వారిని పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడిన కేతావత్ రాకేష్ నాయక్ ని శివలాల్ తండాలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఇరువురి కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేసిన మాజీ డిసిసిబి చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. వారి వెంట గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్ మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, పాల సంఘం చైర్మన్, యువజన నాయకులు మాజీ వార్డ్ నెంబర్లు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వెడల్పు

- **మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** గ్రామీణ ప్రాంత రోడ్లు వెడల్పు.... నారాయణ పూర్ ఆర్ అండ్ బీ రోడ్డు నుండి లచ్చమ్మ గూడెం వరకు డబల్ రోడ్డు వేయిస్తా .. లచ్చమ్మ గూడెంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రోడ్ల అన్నింటిని డబల్ రోడ్లుగా వేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు నుండి అంతంపేటలో మార్నింగ్ ప్రజలతో వాక్ కార్యక్రమంకు వెళ్తున్న సందర్భంగా మండల పరధిలోని లచ్చమ్మగూడెంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆగి కార్యకర్తలు ప్రజలతో మాట్లాడారు. నారాయపూర్ ఆర్ అండ్ బీ రోడ్డు నుండి లచ్చమ్మగూడెం మీదుగా గట్టుప్పల్ వరకు మరియు లచ్చమ్మ గూడెం నుండి శివన్న గూడెం వరకు డబల్ రోడ్డు వేయాలని స్థానిక మాజీ సర్పంచ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ తో పాటు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న వాహనాల రద్దిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల రహదారులను 3.75 నుండి 5.5మీటర్ల వరకు వెడల్పు పెంచాలని అసెంబ్లీలో మాట్లాడి. ప్రభుత్వంను ఒప్పించి నియోజకవర్గంలో మొట్ట మొదటి గా సీఆర్ఆర్ నిధుల నుండి 163 కోట్ల 85 లక్షల రూపాయలు మంజూరు చేయించానని చెప్పారు. అన్ని రోడ్లను వెడల్పు చేస్తానని చెప్పారు. నారాయణ పూర్ నుండి లచ్చమ్మగూడెం మీదుగా గట్టుప్పల్ రోడ్డు.. లచ్చమ్మ గూడెం నుండి శివన్న గూడెం వరకు డబల్ రోడ్డు వేయిస్తానని అన్నారు. ఎక్కడ లేని విధంగా నియోజకవర్గ రోడ్ల అభివృద్ధి జరగనుందని అన్నారు. గ్రామంలో నిర్మాణం అవుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ తొందరగా పూర్తి చేసి ప్రారంభానికి వస్తానన్నారు. లచ్చమ్మగూడెంలో సీసీ రోడ్లు,డ్రైనేజీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, సీనియర్ నాయకులు జక్కలి విక్రమ్, నాయకులు పగిళ్ల శేఖర్, పడుసగోని నరసింహ,గోసిక రాములు,శంకర్ రెడ్డి, పాలకూరి కాషాయ్య, జక్కలి సైదులు, నన్నూరి జగన్, సుధాకర్ రెడ్డి,యాదగిరి రెడ్డి, విరమళ్ల జంగయ్య,సిలువేరు శివ, యాదయ్య,గుదే మహేష్,పగిళ్ల నరసింహ,మేరుగు గిరి, తదితరులు పాల్గొన్నారు.



## భూస్వామ్య వ్యతిరేక పోరులో ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న కామ్రేడ్ కర్రె పాండరన్న





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఆదివారం రోజు కామ్రేడ్ పాండరన్న సంతాప సభలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,బేజాడి కుమార్ మాట్లాడుతూ 1978 నుంచి మొదలుకొని సమారు నలబై యేళ్ళుగా దున్నే వారికే భూమి రణ నినాదాన్ని భుజాన వేసుకొని వీరోచితంగా సాగిన భూస్వామ్య వ్యతిరేక పోరులో క్రియాశీలక పాత్రను పోషించిన కామ్రేడ్ కర్రె పాండరన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా కామ్రేడ్ పాండరన్న ఎంచుకున్న ప్రజా విముక్తి మార్గం,దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం,నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధనకు దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథా ఉన్నత ఆశయం ఎప్పటికీ సజీవంగానే ఉంటుందని,ప్రజల గుండెల్లో పాండరన్న కొలువై ఉంటారని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిలభారత రైతు కూలీ సంఘం . జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, బేజాడి కుమార్ లు అన్నారు.ఆదివారం (జూన్ 29)నాడు మల్లాపురంలో కామ్రేడ్ కర్రె పాండరన్న సంతాప సభ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ కార్యదర్శి మోటే అంజయ్య అధ్యక్షతన జరిగింది.కామ్రేడ్ పాండరన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు,నివాళులర్పించారు.అనంతరం జరిగిన సంతాప సభలో జనార్ధన్, కుమార్ మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను,దేశాభివృద్ధిని మరిచి, పిడికెడు మందిగా ఉన్న బడా కార్పోరేట్ సంస్థలకు దేశ సంపదను కొల్ల గొట్టుక పోవడానికి గేట్లు ఎత్తివేసి దేశానికి,ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తుందని ఆరోపించారు.ఉగ్రవాదులతో, పాకిస్తాన్ తో చర్చలు జరుపుతాము తప్ప, మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రశ్నే లేదని చెపుతున్న మోడీ సర్కార్, కోట్లాది రూపాయల విలువైన అటవీ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టడానికి ఎంత ఉబలాట పడుతున్నదో ప్రజలు అర్థం చేసుకోవాలని,స్వదేశీ నినాదం పేరుతో అధికారంలోకి వచ్చి,విదేశీ విధానాన్ని అమలు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కటొక్కటిగా ప్రైవేట్ పరం చేస్తూ,శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నింపుతూ,కార్మిక,ఉద్యోగ హక్కులను కాలరాయడానికి కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కర్రె పాండరన్న జీవిత భాగస్వామి లక్ష్మి,కుమారులు జహంగీర్, మధు,కూతుర్లు, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా నాయకులు బర్మ బాబు, తమ్మడి అంజయ్య,చిర బోయిన కొమురయ్య,ఆర్. ఉదయ్, కొంగర సాయిరాం, యెలగందుల సిద్దులు, వంగాల మధు సూదన్ రెడ్డి, గడ్డం యాదగిరి,కళ్లెం బాల్ నర్సయ్య, సుంచు రాములు,సత్తయ్య, సాయిలు, నారాయణ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 30:** రామన్నపేట మండలంజనంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ వెంకన్న యాదవ్ తండ్రి రేఖ బుగయ్య యాదవ్ మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చలమల లింగారెడ్డి యాదవ సంఘం అధ్యక్షుడు పద్మ వెంకన్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆగు సత్యనారాయణ జోగు మల్లేష్ ఐలయ్య లింగయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## అక్రిడిటిటెషన్ కార్డు కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్ఎన్ఐకే విలువ ఎక్కువ

- **తొలి అక్షరం రిపోర్టర్ రామన్నపేట నోముల శంకర్**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఆర్ఎన్ఐ సర్టిఫికెట్ కలిగిన పత్రికల్లో పనిచేసే వారు పాత్రికేయులే. అక్రెడిటిటేషన్ కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్ ఎన్ ఐ కె విలువ ఎక్కువ. అక్రెడిటిటేషన్ బస్సులో ప్రయాణించడానికి, రైలు లో ప్రయాణించడానికి మాత్రమేఉపయోగపడుతుంది. ఎడిటర్ ఇచ్చే పాస్ కి విలువ ఎక్కువ ఉంటుందని సీనియర్ జర్నలిస్టులు గుర్తించాలి. అక్రెడిటిటేషన్ బ్రహ్మ పదార్థమైనట్లు అక్రెడిటిటేషన్ ఉంటేనే వారు జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి యొక్క ప్రాథమిక విధులనుభంగం కలిగించడమే. అక్రెడిటిటేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని పోలీసులను, ప్రజలను ప్రక్క తోవ పట్టించి. అక్రెడిటిటేషన్లు లే?? రిపోర్టర్స్ ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. దయచేసి ఎవ్వరు తప్పుగా అనుకోకండి ఇది తోటి రిపోర్టర్స్ చేసే వ్యాఖ్యలకు స్పందించాలి. కొంచం రాగద్వేషాలు లేకుండా అన్ని చోట్లా ఒకరినొకరు మనమే కలుపుకొని ఐకమత్యంగా జర్నలిస్టులు నిలబడాలి. నకిలీ జర్నలిస్టులని నెత్తి, నోరు కొట్టుకుంటున్నారు. అక్రెడిటిటేషన్ రాకపోయినా ఆ సంస్థ ఐడి కార్డు ఉంటే చాలు అక్రెడిటిటేషన్ కొలమానం కాదు. అక్రెడిటిటేషన్ లేనివారు పెట్టింది వార్త కావడం కాదా అధికారులు నాయకులు ప్రజలు గుర్తించి జర్నలిస్ట్ పత్రికలనీ గుర్తు చేయాలి. ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు. వారికి లేని బాధ మీకెందుకు. జర్నలిస్ట్ దమ్ము అన్నది జర్నలిస్ట్ పత్రికా రూపంలో వార్తల చూపించి, దగ్గర ఉన్న ప్రాంతాల్లో ఎన్నో చట్టవ్యతిరేకమైన పనులు జరుగుతున్నాయి వాటిని భయట పెట్టాలి. రాజకీయ నాయకులకు తొత్తులుగా ఉండకుండా ప్రజలకు ప్రభుత్వ వారధిగా ఉండి సమస్యలను పత్రిక రూపకంగా బయట ప్రపంచానికి జర్నలిస్ట్ తెలియపరచాలి. దేశంలో రాష్ట్రంలో గాని ఒక సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి, ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ లోగో ఇచ్చి న్యూస్ కొరకు వస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు. కానీ నిర్దేశిత ప్రకారం కొన్ని అక్రెడిటిటేషన్ కార్డులను మాత్రమే మంజూరు చేస్తారు. అక్రెడిటిటేషన్ ఎప్పటికీ జర్నలిస్టుకు ప్రామాణికం కాదు.అతను రాసే వార్తలే ప్రామాణికం. విలేకరుల ముసుగులో దందాలు చేసే నీచ రాక్షస వ్యక్తిత్వాన్ని వదిలివేయాలి. వార్తలో సత్తా ఉండి, జర్నలిస్ట్ కలానికి పదును పెట్టి, వార్తను పదునైన మార్చాలి. చెత్త రాజకీయాలను వదిలివేసి, మరల విలేఖరి అనే పదానికి సమాజంలో అధికారులకు ప్రజలకు జరుగుతున్న సమస్యలను పత్రిక ప్రకటన ద్వారా నిర్భయంగా పాత్రికేయులు తెలియపరచాలి.

# రాంబల్ నాయక్ తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరం

**● గిరిజన నేత రాంబల్ నాయక్‌ను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎక్లాస్ ఖాన్ పేట పొడగుట్ట తండాకు చెందిన మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి గిరిజన నాయకులు రాంబల్ నాయక్ తండ్రి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని రాంబల్ నాయక్ ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు, రాంబల్ నాయక్ తన తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. రాంబల్ నాయక్ తండ్రి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి హరీష్ రావు వెంట రాంబల్ నాయక్ ను పరామర్శించిన వారిలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎస్టీ ఎస్సీ కమిషన్ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రవి యాదవ్ లు ఉన్నారు.

# హరీష్ రావుకు ఘన స్వాగతం

**● హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ● స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ● బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, సమ్మె సత్యనారాయణ**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ గారి తండ్రి మూడవత్ గోప్య నాయక్ గారు మృతిచేందిన కారణంగా రాంబాల్ నాయక్ ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారికి తిమ్మాపూర్ ముఖ్య కూడలి వద్ద ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, కొండారెడ్డిపల్లి మాజీ శేఖర్ పంతులు, పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రాజ్ మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అజయ్,జంగిల్ కుమార్,బీ ఆర్ ఎస్ నాయకులు శివచారి,పద్మారావు,దినేష్ సాగర్, సుధీర్, గుట్ట రాజు, కాడాలా శ్రీశైలం, పెంజర్ల జైపాల్,అనిల్ గూడూరు సురేష్,గూడూరు గణేష్, నవాజ్ తదితరులు హరీష్ రావు కి స్వాగతం పలికారు.

# యువతే దేశ భవిష్యత్తు... స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

**● యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివశరణ్ రెడ్డి**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 29:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి హైదరాబాదులో యువజన కాంగ్రెస్ పార్టీ నరసింహులపేటయూత్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యువ నాయకులతో ముక్తంగా సంభాషించిన శివశరణ్ రెడ్డి యువతే దేశ భవిష్యత్తు. రాజకీయాల్లో యువత అధికంగా పాల్గొనాల్సిన సమయం ఇదే. సమాజాన్ని మార్చే శక్తి యువతలోనే ఉంది. మీరు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టాలి. ప్రజలకు దగ్గరగా ఉండి సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు ఉంది. యువజన కాంగ్రెస్ వేదికగా మీరు రాణించేందుకు అఖండ అవకాశాలు ఉన్నాయి," అని స్పష్టంగా పేర్కొన్నారు.అలాగే పార్టీ పట్ల నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం ఉన్న యువతకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు, సామాజిక న్యాయం కోసం పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

# పేదింటి కలలను సాకారం చెయ్యటమే ప్రభుత్వ లక్ష్యం: ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి కలలను సాకారం చెయ్యటమే లక్ష్యంగా పెట్టుకొని ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యటం జరిగింది.ఈ ఇందిరమ్మ ఇండ్లు శర వేగంగా నిర్మాణాలు జరగుతుండటం వలన హర్షం వ్యక్తం చేస్తూ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.ఈమె వెంట ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు.



# ఇంతకు ఇది ప్రైవేటు పాఠశాల.... లేక ప్రభుత్వ పాఠశాల

**● చేతి వ్రాతతో ప్రింటింగ్ అక్షరాలను సైతం మరిపిస్తున్న విద్యార్థులు**

**చూసేవారందరికీ నిజంగా ప్రింటింగ్ అక్షరాల అనే భ్రమ కలిగే చేతిరాత ఆ విద్యార్థుల సొంతం ● ఇది మరి ఎక్కడో కాదు... మన షాద్నగర్ నడిబొడ్డున గల జిల్లా పరిషత్(కుంటబడి) హై స్కూల్‌లో విద్యార్థుల చేతిరాతను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బి శంకర్ ● సంతోషం వ్యక్తం చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. భాగ్యమ్మ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** ఒక తండ్రికి తన కొడుకు లేదా కుమార్తె పుట్టినప్పుడు కలిగే సంతోషం నిజమైన సంతోషం కాదు. ప్రజలు ఆ కొడుకుని లేదా కూతురుని చూసి, వారి మంచి పనుల గురించి పొగిడినప్పుడు కలిగే సంతోషమే నిజమైన ఆనందం, అని వేమన శతకంలో చెప్పబడిన విదంగా మన షాద్ నగర్ పద్మావతి కాలనీలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (కుంటబడి) విద్యార్థిని విద్యార్థులు నిరూపిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళితే ఒక ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలను తలపించే రీతిలో విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీషు చేతి రాతతో అక్షరాలను ముత్యాల లాగా వ్రాస్తుండడం చూస్తే అందరికీ ఆశ్చర్యం వేస్తుంది. ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ బి శంకర్ సారథ్యంలో స్కూల్ అసిస్టెంట్ బి నర్సింలు, స్కూల్ అసిస్టెంట్ ఏ రాజశేఖర్ ఆధ్వర్యంలో అత్యంత నైపుణ్యంతో విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీష్ చేతి రాతలో రాటు తేలుతున్నారు. అసలు వారు రాస్తున్న చేతిరాతను చూస్తే అది కచ్చితంగా ప్రింటింగ్ అనే విధంగా మన కళ్ళు మనల్ని మోసం చేస్తాయి అనడంలో సందేహమే లేదు, అలాంటి అద్భుతమైన చేతిరాతను విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులలోని చేతి రాత నైపుణ్యాలను వెలికి తీయడంలో ఇంగ్లీష్ అధ్యాపకులు చేస్తున్న కృషి అమోఘమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే భాగ్యమ్మ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సకల సౌకర్యాలతో, అత్యంత గొప్ప నైపుణ్య విలువలు కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఎత్తుకు ఎదుగుతున్నారని, గొప్ప నైపుణ్యం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతారని అందుకే విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కే భాగ్యమ్మ అందరిని కోరారు. అత్యుత్తమ చేతిరాతతో అందరు మండలాలు పొంది ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ప్రోత్సాహం లభిస్తుందని తమ పాఠశాలలో సుమారు 58 నుంచి 60 మంది విద్యార్థిని, విద్యార్థులు అత్యుత్తమ చేతిరాత నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని వారిని జాతీయ స్థాయి చేతిరాత పోటీలకు కూడా పంపే విధంగా వారిని తీర్చిదిద్దుతామని ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ బి శంకర్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమమైన బోధన చేయడానికి, వారిలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి, అందరికీ సంపూర్ణ సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కే.భాగ్యమ్మకు, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి

**● మీడియా కార్యాలయంపై దాడి సిగ్గుచేటు**

**● ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ డిమాండ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటని,దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్.. శనివారం హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మహా న్యూస్ కార్యాలయంపై ఘటన ఖండిస్తూ ప్రజా సంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ....మీడియా కార్యాలయం పై దాడి అంటే వ్యక్తుల స్వేచ్ఛ పై దాడి చేసినట్లే నని,అలాంటి వారిని ప్రభుత్వం వదిలేపెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు. గత పది ఏళ్ళు తెలంగాణ రాష్ట్రాన్ని ఎలిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ కూడా మీడియా ను వార్తలు రాయకుండా అడ్డుకుని, మళ్ళీ అదే దాడులను చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కార్యాలయం పై దాడికి పాల్పడిన దుండగులను, అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మీడియా కార్యాలయాలపై దాడులు జర్నలిస్టులపై బెదిరింపులు చేయడం చాలా హేయమైన చర్య సిగ్గుచేటు అయిన విషయం ఇది ఇలాంటి వారికి సహకరించే వ్యక్తులను కూడా వదలోద్దని కోరారు.

# నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**● జిల్లా సెక్రెటరీ ఉపేందర్**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 29:** MRPS నూతన జిల్లా కమిటీ లో ఎన్నుకోవడం జరిగింది.. నూతన కమిటీలో జిల్లా సెక్రటరీ గా కొమిరె ఉపేందర్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ. జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్.. జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి.. నర్సింహులపేట మండల అధ్యక్షుడు మందుల పరిశురాములు, నర్సింహులపేట ఉపాధ్యక్షుడు దూరు రమేష్.. ఇతర జిల్లా కమిటీ నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# సరళ మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే దంపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపూర్ శివారులోని రాచకొండ గుట్టలో వెలసిన సరళ మైసమ్మ ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు. ఆలయానికి చేరుకున్న రాజగోపాల్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. సరళ మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయన సతీమణి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.

# రఘునాథపురం నుంచి నిజామాబాద్‌కు బస్సు సౌకర్యం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామం ఆదివారం రోజున యాదగిరిగుట్ట నుండి నిజామాబాదు బస్సు సౌకర్యం రఘునాథపురం గ్రామం మీదుగా వెళ్లడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కి రఘునాథపురం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వేద సాయి చంద్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** అమరచింతలో స్వర్గీయ వేద సాయి చంద్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని "సాయి చంద్ యాదిలో" నిర్వహించిన సభలో తాజామాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి పాల్గొని నివాళులు అర్పించి ప్రసంగించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కలిపించాలి: కొత్త బాలరాజు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 29:** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరతనన్న కొత్త బాలరాజు 40 సంవత్సరాలు పాటు సామాన్య కార్యకర్తగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నల్గొండ జిల్లా మధ్య విమోచన కమిటీ చైర్మన్ గా ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడిగా మరియు ప్రధాన కార్యదర్శిగా పార్టీ కొరకు సేవలందించిన తాను మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు స్వర్గీయ ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి శిష్యునిగా రాజకీయాల్లో ఉన్న నాకు యాదాద్రి జిల్లా డిసిసి అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్యలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు.



# విగ్రహ పనుల పరిశీలన

● భారత రాజ్యాంగ పీఠ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ పనుల పరిశీలన



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లా పర్యటనకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేస్తున్న సందర్భంగా అదేరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ మహబూబాబాద్ పట్టణంలోని హరిజనవాడ సెంటర్లో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. విగ్రహావిష్కరణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మహబూబాబాద్ మున్సిపల్ డి ఈ ఉపేందర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కటుకూరి ప్రసాద్, తప్పట్ల వీరన్న, తప్పట్ల చాణిక్య, మంగళపల్లి రాజకుమార్ మరి కొంతమంది యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగంపల్లి బిక్షమయ్య మృతి

- నివాళులర్పించిన నోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ...





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29:** కడసారి కామ్రేడ్కు కన్నీటి జోహార్లు అర్పించిన నోపా జిల్లా బృందం నొప అధ్యక్షులు ఎలమందల కృష్ణ ప్రసాద్, కొండూరి వెంకన్న, జంపాల యాకన్న,కొలిపాక మల్లయ్య, తక్కెళ్ళపల్లి వీరభద్రం, నేల పోగుల దుర్గయ్య, ఎడ్ల దశరథం, ఆగుత్తి సురేష్,తక్కలపల్లి శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్,లింగంపల్లి విక్రమ్, తక్కెళ్ళపల్లి రాకేష్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 1991-92 విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళన ఆదివారం నాడు షాద్ నగర్ లో ఏ బి ఫంక్షన్ హాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు పలువురు ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు అనంతరం వారు ఏ ఏ పొజిషన్లో ఉన్నారో ఒకరికి ఒకరు వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యను అభ్యసించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అప్పుడు చదువుకునే రోజుల్లో క్రమశిక్షణతో విద్యను అభ్యసించినందుకే మేము ప్రయోజకులము అయ్యామని తెలిపారు. ఉపాధ్యాయులు, అడివప్ప,యాదగిరి చారి,లక్ష్మయ్య, పూర్వవిద్యార్థులు, రామచంద్రయ్య,శ్రీశైలం,సుదర్శన్,యాదగిరి విజయలక్ష్మి, రమాదేవి,శోభారాణి,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయి

● స్థానిక ఎన్నికల్లో కామ్యూనిస్టులను గెలిపించండి ● సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్

● అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్






**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** కమ్యూనిస్టులను గ్రామాల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని డబ్బు ప్రలోభాలకు లొంగకుండా నిబద్ధత కలిగిన కామ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవి కుమార్ పిలుపునిచ్చారు. వెల్లంకి గ్రామంలో జరిగిన సిపిఎం విస్తృత స్థాయి సమావేశంకు ముఖ్య అతిధిగా హాజరైన మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులే అని ఉద్యమించే కామ్యూనిస్టులను ప్రజా ప్రతినిధులుగా గెలిపిస్తే ప్రజల పక్షాన నిలబడతారన్నారు. కులం, మతం,డబ్బు ప్రలోబాలకు లొంగి ఐదు సంవత్సరాల భవితవ్యాన్ని తాకట్టు పెట్టొద్దన్నారు. కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళ దేశానికే ఆదర్శంగా నిలిచి విద్యా, వైద్యం, కనీస వేతనాల అంశాల్లో అగ్ర బాగాన నిలిచిందాన్నారు. రాష్ట్రంలో గంగాదేవిపల్లి, ప్రగతినగర్ గ్రామాలు కమ్యూనిస్టుల పాలనలో ఆదర్శ గ్రామాలుగా నిలిచాయన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో నర్రా రాఘవరెడ్డి వంటి ఆదర్శ నాయకులను ఏకంగా ఆరు సార్లు గెలిపించి ఆదరించారని అన్నారు. గ్రామాల్లో ప్రజల గోడు పట్టని పెట్టుబడిదారులు గ్రామాలకు వచ్చి ఎన్నికల ముందు డబ్బులతో ప్రజలను మోసాగించాలని చూస్తున్నారని వారికి ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని అన్నారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందివ్వాలి**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహాంగీర్** రామన్నపేట మండలంలో గ్రామాల్లో అర్హులైన పేదలకు రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. కనీసం ఇండ్లు లేని పేదలను ఎంపిక చేయకుండా గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహారిస్తుందాన్నారు.ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ నాయకులే తమకు నచ్చినట్లుగా ఎంపిక చేశారు. గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేస్తామని చెప్పి గాలోకోదిలేశారని అన్నారు. వెంటనే అనర్హులకు బదులుగా అర్హులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మాజీ సర్పంచ్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, బర్ల బాబురావు, సింగిల్ విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి,ఆవనగంటి స్వామి, కరకంటి మల్లయ్య, కన్నెబోయిన రాజాలింగం, తాటిపాముల సంతోష, మహేష్, తాటిపాముల మంగ, ఆవనగంటి హరీష్,ఎర్రోళ్ళ నర్సింహా, అంకేం నాగరాజు తదితరలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● శ్రీ అరవింద విద్యాలయం మహబూబాబాద్ 1991- 92 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29:** మహబూబాబాద్ పట్టణంలోని డి ఎస్ ఆర్ కన్వెన్షన్ లో శ్రీ అరవింద హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - 1991- 1992 బ్యాచ్ కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు.**జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం** ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 33 సంవత్సరాల క్రితం మీకు విద్యా బుద్ధులు నేర్పాం, ఆరోజు మిమ్మల్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలనే మా ప్రయత్నం,ఈ రోజు మిమ్మల్ని చూస్తుంటే అర్థమవుతుందన్నారు,నాటి విద్యార్థులుగా స్కూల్లో చదువుకున్న రోజులు,నాటి జ్ఞాపకాలు గుర్తు పెట్టుకొని నేడు మీరు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామని అలాగే బడిలో చదువుకున్నామా,వెళ్ళామా అని కాకుండా మీ యొక్క 1991- 1992 బ్యాచ్ విద్యార్థులు ఈ గ్రూపులో ఉన్న విద్యార్థుల కష్ట,సుఖాల్లో పాలుపంచుకుంటున్న విషయం తెలిసి చాలా సంతోషంగా ఉన్నామని,గత ముప్పై మూడు సంవత్సరాల లాగా ఇలాగే భవిష్యత్తులో కూడా మీరంతా కలిసి ఉండాలని కష్ట,సుఖాలలో పాలుపంచుకొని చేదోడు,వాదోడుగా సమాజంలో ముందుకు సాగాలని మంచి పేరు ప్రఖ్యాతలు,ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాం అన్నారు,అనంతరం నాటి ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన చంద్ర దేవ్ ఆచార్య గురువులు, విద్యార్థులు, మిత్రులు అందరూ మరణించిన గురువు నరసింహ చారి, విద్యార్థులు అనిల్,రవి, కవిత వారి చిత్రపటాలకు ఘనంగా పూలమాలలతో నివాళు లర్పించడం జరిగింది,ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు చంద్ర దేవ్ ఆచార్య,గురువులు శ్రీరాం, వీరస్వామి,లక్ష్మీనారాయణ,కుమార స్వామి,సలీం మహ మూద్,ఫజల్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఇతర దేశాలలో స్థిరపడిన వారు కూడా ఈయొక్కకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గత స్నేహాలు,అనుభవాలను గుర్తు చేసుకుంటూ,ఒక ఆత్మీయ వాతావరణంలో మాట్లాడుతూ.మీలాంటి గొప్ప వ్యక్తుల దగ్గర చదువు నేర్చుకునే అవకాశం మాకు రావడం మా యొక్క అదృష్టం అని భావిస్తున్నాం అని,నాటి అరవింద హైస్కూల్ పాఠశాల మాత్రమే కాదు, మాకు ఒక దేవాలయం అని అన్నారు, ఈ యొక్క పాఠశాలలో చదివిన ఎంతోమంది ఈ రోజు వ్యవస్థలో ప్రముఖ స్థానాల్లో ఉన్నారు, గురువులుగా మీరు నేర్పిన బోధన శైలి, జ్ఞానం మీ యొక్క వ్యక్తిగత లక్షణాలు మా జీవితం పై సానుకూల ప్రభావం చూపి సరైన మార్గంలో నడిచే విధంగా దోహదపడ్డాయి అని, మీరు ఉపాధ్యాయులుగా మా జీవితాలకు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఇచ్చారు అన్నారు, మీరు నేర్పిన సేవా కార్యక్రమాల వలన ఈరోజు మా 1991- 1992 బ్యాచ్ లో ఏ ఒక్కరికి కష్టం వచ్చినా మేమున్నామని సాయం చేయడానికి ముందు ఉంటూ మా గ్రూప్ ద్వారా పలువురికి సహాయ సహకారాలు అందిస్తున్నామని, ఈ సమ్మేళనంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ మన స్నేహాలు, మన అనుభవాలు, మన పాఠశాల జీవితం,మనందరికీ ఒక మర్చిపోలేని అనుభవం, ఈ సమ్మేళనం మనందరికీ ఒక కొత్త అనుభవం ఇస్తుందని అన్నారు.

# మీడియాపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య



● మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

● టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫీషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జి.శ్రీనివాస్ (పేపర్ శ్రీను)



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** మీడియా పై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను )డిమాండ్ చేశారు. ఆదివారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడికి నిరసనగా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం పాటుపడుతుంటే వీధి రౌడీల్లా వచ్చి మీడియా ఛానళ్లపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన జర్నలిస్టులపై దాడులు చేయడం ఒక పిరికిపంద చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా పై దాడులు చేయడం సరికాదని హెచ్చరించారు. ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా వార్తలు వస్తే న్యాయపరంగా చర్యలు తీసుకోవాలి లేదా అందుకు కౌంటర్ ఇవ్వాలే తప్ప దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం సమాచార సేవ చేస్తున్న మీడియా రంగాలపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడి సంఘటనలు సభ్య సమాజంలో తలదించుకునేలా ఉన్నాయని, పత్రికా స్వేచ్ఛను హరిస్తే వాస్తవాలు వెలుగులోకి ఎలా వస్తాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేసే మీడియాపై దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో ఉన్న నాయకులు ప్రధాన పక్షానికి మంచి సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాటుపడాలి కానీ, వార్తా ప్రసార కథనాలను అడ్డంపెట్టుకుని మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం దాడి చేసిన వారిని పట్టుకుని తీవ్రంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని పేర్కొన్నారు. దాడులు చేసినంత మాత్రాన వాస్తవాలు బయటకు రాకుండా పోవని, నిజాలు నిర్భయంగా బయటకు వస్తాయన్న విషయాలను ప్రతిపక్ష పార్టీల నేతలు గ్రహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్, అల్వాల దర్శన్, విష్ణు, నీరటి శివకుమార్, ఫయాజ్, ఇలియాస్, సమీ, సలీం, సాబీర్, శ్రీకాంత్, కాజా సోయల్, శ్రావణ్ గౌడ్, మహమ్మద్ రియాజ్, కార్తీక్, రమేష్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుంటాబడి 2011 - 2012 బ్యాచ్
- 14 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం
- పలువురు విద్యార్థిని విద్యార్థులు బాల్యాన్నీ గుర్తు చేస్తూ మాట్లాడారు..





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** ఉపాధ్యాయులు మాదవిలత, అర్జునప్ప, ఎండి మన్నన్, పుష్పలత విద్యార్థులు డిసుమన్, అంజనేయులు, తదితరులు మాట్లాడుతూ చాలా సంతోషంగా వ్యక్తంచేశారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి స్కూల్ లో 14 సంవత్సరాలు చదివి మళ్ళీ కొన్ని సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత 2011-12బ్యాచ్ విద్యార్థులు మన కుంట బడిలో నేడు బాల్య మిత్రులు అందరూ ఆత్మీయ సమావేశం ఏర్పాటు సందర్భంగా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఒక దసరా, దీపావళి,సంక్రాంతి, ఒక బర్త్ డే,మన ఇంట్లో పండుగ చేసుకుంటే అన్ని కలిపితే ఎంత ఆనందంగా ఉంటుందో అంతకు మించి ఈ రోజు 100 రేట్ల బాల్యంలోకి వెళ్లినంత ఆనందానిచ్చిందన్నారు.అందరు కలిసి సరదాగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరి అభిరుచులను ఒకరు పంచుకొంటూ అప్పటి అల్లరి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ మళ్ళీ అల్లరి చేస్తూ ఆటా పాటలతో గడిపిన ఆనందహేళ మళ్ళీ వస్తే బాగుండని నెమరు వేసారు.మా వయసు మరిచిపోయి బాల్యములోకి వెళ్లి వచ్చినట్లైంది అని ఈ ఆనంద సమయంలో అందరితో చిన్ననాటి స్నేహితులతో గడపడం ఎంతో అనుభూతి పొందానాని ఈ కలయికతో మాన మిత్రుల కలయిక చాలా ఆనందాన్ని కలిగించింది ఎన్నో రోజులు గడిచినా అదే ఆ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.గురువులతో మిత్రులతో ఆనందంగా గడిపిన క్షణాలు మాన యొక్క ఆయురారోగ్యాలను పొందేటిగా అనిపించింది ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పది స్నేహం అన్నది ఎంతోమంది ప్రముఖులు వారి కవితలు ద్వారా గేయాల ద్వారా జానపదాల ద్వారా తెలియజేసినప్పటికీ స్వయంగా పొందే అనుభూతి వేరే విధంగా ఉంటుందని.ఆదివారం మా కలయిక ద్వారా తెలిసింది ఎన్నో రోజులు గడిచి అందరికీ వివాహాలై పిల్లాపాపలతో సంతోషంగా ఉండు సంసార సాగరాలు ఈదుతూ అలా స్నేహితులతో కలిసి కష్టసుఖాలను పంచుకోవడం ద్వారా జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తిని పొందగలిగాం.మన అందరం ఎక్కడ వున్నా అందరం పిల్ల పాపాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆర్థికంగా ఎదుగుతూ వుండాలని వేడుకొన్నారు.గంట్లవెల్లి సుమన్,సురేష్,హరి,పవన్,లింగం,మనోహర్,శ్రీను,స్వప్న,సరిత,ప్రవళిక,జ్యోతి,మమత,సాయి,శ్రీను,వినోద్,శేఖర్,శివ, విధ్యర్థులనుద్దేసించి మాట్లాడారు, విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై భౌతిక దాడులన్ని రాజ్యాంగం, ప్రజా స్వామ్యంపై దాడులే...

- గత 10 ఏళ్ళుగా ప్రజలుచే పరిపాలనా, గౌరవం పొందిన పార్టీ, ప్రస్తుతం ప్రతి పక్షపార్టీగా ఉండవలిసిన బి ఆర్ యెస్ మూకలే మహాన్యూస్ ఛానల్ పై దాడులకు బాద్యులు అనే ఆరోపణలు రావడం దురదృష్టం..
- రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వ చర్యలు ఉండాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29:** జర్నలిస్టుల పైన జరిగే దాడులు మొత్తం కూడా రాజ్యాంగం ప్రజాస్వామ్యం పైన జరిగే దాడులుగానే భావించాలని, డబ్ల్యూ జే ఐ జిల్లా కన్వీనర్ నాయిని ఇంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా కోర్టు సెంటర్ లో శనివారం మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై భౌతిక దాడులకు నిరసన కార్యక్రమంలో పలువురు వక్తలు అన్నారు, తెలంగాణా, మరియు సామాజిక ఉద్యమకారులు (నాగార్జున ) ఉప్పలయ్య, వకీలు దర్శనాల రామకృష్ణ మాట్లాడుతూ,ముందుగా టీ -న్యూ యాంకర్ స్వచ్ఛ మృతికి సంతాపం తెలిపి జోహార్లు అర్పించారు, మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడిని ముక్త ఖండించాలని కోరారు.. ప్రశ్నించే గొంతులు జర్నలిస్టులు ఉంటేనే రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి బలం బలగం అన్నారు మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడిని ప్రజలపై జరిగిన దాడిగానే భావించాల్సి ఉంటుందన్నారు.. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ సభ్యులు వేముల అయోధ్య రామయ్య. తొలి సమయం దినపత్రిక ఎడిటర్ మాట్లాడుతూ.. స్వేచ్ఛ లాంటి సామాజిక బాధ్యత, విలువలతో కూడిన జర్నలిస్ట్ ఆత్మహత్య సందర్భంలోనే.. మరొక అత్యంత భయానక దాడులు మహా న్యూస్ ఛానల్ కార్యాలయం భౌతిక దాడులు జరగడాన్ని,జర్నలిస్టు సమాజం ముక్తకంఠం తో ఖండించాలని అన్నారు. అహింసా మార్గంలో చుక్క రక్తం చిందించకుండా, అహింసావాది గాంధీ మార్గంలో రాష్ట్రాన్ని సాధించాలని పిలుపునిచ్చిన అమరజీవి ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తి తో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు జరగడం దారుణం అన్నారు, పదేళ్లుగా పరిపాలించే అవకాశం పొందిన, ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వర్తించ వలసిన బిఆర్ఎస్ పార్టీ మూకలు ఈదాడులు చేసారనే ఆరోపణలు రావడాం అత్యంత విషాద అన్నారు, ఈ నిరసన కార్యక్రమంలో వార్తాపత్రిక బ్యూరో ఆకుల రమేష్, సుమన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం శ్రీనివాస్ పిలుపు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 29:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని2025 జూలై 9న కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మికుల సంఘాల సమైక్య ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు.ప్రభుత్వ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత అసంఘటిత రంగంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం 26 వేల రూపాయల జీతం నెల జీతాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి మోటార్ రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు ఇస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా జాతీయ సంఘాలు పిలుపులో భాగంగా జులై 9న జరుగు సమ్మెలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ ,జిల్లా ఉపాధ్యక్షులు హలవత్ లింగన్న, ఏపూరి వీరభద్రం, ఎండి జబ్బార్, జిల్లా నాయకులు పులిగిల్ల బాలమల్లు, తెలబోయిన కృష్ణ, భుక్య రాము, తేజావత్ శోభన్, అల్లి ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ

- లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ దాతృత్వం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్29:** పేదరికం,అనారోగ్యంతో అల్లాడుతున్న ఓ కుటుంబానికి ఆపన్నహస్తం అందించి 'లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్' (నకిరేకల్) మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది.ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, పెద్దమండవకు చెందిన 85 ఏళ్ల ధనమ్మ, ఆమె ఇద్దరు కుమారులు భూషి, దశరథ మస్కులర్ డిస్ట్రోఫీతో బాధపడుతూ కడు పేదరికంలో జీవనం సాగిస్తున్నారు. కంటికి రెప్పలా వారిని చూసుకుంటున్న ధనమ్మకు ఆసరాగా నిలిచింది లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్.ఆదివారం, లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ధనమ్మ ఇంటికి వెళ్లి ఆమె కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమకు అందిన ఈ సాయంతో ధనమ్మ కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేసింది.ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ఫౌండేషన్ కృషిని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, వంగూరి వినయ్ పాల్గొన్నారు.

# షాద్ నగర్ డివిజన్ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి తెలుగు శిక్షణ తరగతులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** షాద్ నగర్ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఈరోజు వివేకానంద బాలికల ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు మోటివేషనల్ స్పీకర్ ఎం రాధాకృష్ణ రావు సార్ పాల్గొనడం జరిగింది వారితోపాటు తెలుగు సీనియర్ ఉపాధ్యాయులు యం నరేందర్ రావు భాష పై తగు సూచనలు ఇస్తూ విద్యార్థులకు తెలుగును ఎలా బోధించాలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం షాద్ నగర్ కమిటీ కార్య నిర్వాహక వర్గం మరియు పలు ప్రైవేట్ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమాన్ని వివేకానంద బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడానికి సహకరించిన పాఠశాల డైరెక్టర్ హర్మల్ రవిప్రకాష్ మరియు పాఠశాల యజమాన్యానికి ప్రైవేట్ టీచర్స్ పోరం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 29:** స్థానిక ఎన్నికల కంటే ముందు రిజర్వేషన్ అమలు కాని యెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీసీ బలగం ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారువరిపల్లి అనిల్ కుమార్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూతెలంగాణలో బీసీ వర్గాల హక్కులను రక్షించడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్క బీసీ ముందుకు రావాలని సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అధికారికంగా హామీ ఇచ్చింది ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 18 నెలలు గడిచిపోయింది అని మరియు బీసీల రిజర్వేషన్ అమలు అయ్యాకనే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కంటే ముందే కామారెడ్డి డిక్లరేషన్ హామీని కచ్చితంగా అమలు చేయాలి.చేయని యెడల బీసీ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు స్వయంగా బరిలోకి దిగుతారు" అని స్పష్టంచేశారు. "బీసీ వర్గాల రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు.సామాజిక న్యాయం కోసం బీసీ వర్గాలు ఎప్పుడూ వెనక్కి తగ్గవు.కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమం పుట్టుకొస్తుంది మరియుఇది కేవలం ఒక వ్యక్తి మాట కాదు ం కోట్లాది బీసీ వర్గాల ఆశ. రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి" అని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# ద్విచక్ర వాహనంపై జారిపడి మహిళ మృతి



**తొలి అక్షరం/చిట్యాల, జూన్ 29:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలానికి చెందిన చింతకింది రాజమని(57) ఈనెల 27న తమ వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలం కాకర్ల పల్లెకు వెళుతుండగా మార్గం మధ్యలోనే తిరుమలపూర్ లో ద్విచక్ర వాహనానికి.పంది అడ్డు రావడంతో ఆమె కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను వెంటనే చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో హన్మకొండ సమీపంలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. మృతురాలి భర్త రవీందర్ ఉన్నారు.కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు

## వామ్మో.. తమన్నా ఏంది ఇలా తయారైంది.. లుక్ చూసి అంతా షాక్



తెలుగు ప్రేక్షకులని తన నటన, డ్యాన్స్ తో ఎంతగానో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ తమన్నా. టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటిస్తూ తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్లలో స్థానం దక్కించుకుంది. వైవిధ్యమైన పాత్రల్లో మెరిసి, ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి అనేక అవార్డులు కూడా సొంతం చేసుకుంది. చివరిగా ఓదెల 2 చిత్రంతో పలకరించింది. ఈ సినిమా ప్రేక్షకులని అంతగా అలరించలేకపోయింది. అయితే తమన్నా హీరోయిన్‌గా చేస్తూనే అడపాదడపా స్పెషల్ సాంగ్స్‌లో మెరుస్తూ అదరగొడుతుంది. తమన్నా నెక్స్ట్ ప్రాజెక్ట్ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. ఆమె విజయ్ వర్మ అనే వ్యక్తితో ప్రేమలో మునిగి తేలింది. కొన్నాళ్ల పాటు ఇద్దరు సరదాగా కలిసి తిరిగారు. ఏమైందో ఏమో కాని ఇటీవల వారు బ్రేకప్ చెప్పుకున్నట్టు సమాచారం. ఇక ఇదిలా ఉంటే తాజాగా తమన్నా స్టన్నింగ్ లుక్ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పాలఛాయ లాంటి శరీరం, సన్నని నడుము, చూడచక్కనైన రూపంతో పాలరాతి శిల్పంలా కనిపించే తమన్నా ఇప్పుడు చాలా లావుగా గుర్తు పట్టలేనంతగా మారంది. అసలు ఈమె తమన్నానేనా అని కొందరు నోరెళ్లపెడుతున్నారు. ఈవిడ మా ఫేవరేట్ హీరోయిన్ తమన్నా కాదు, మిల్కీ బ్యూటీ ఇలా మారిపోవడం ఏంటి, తమన్నాని ఇలా చూస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. అంటూ నెటిజన్లు తమ రియాక్షన్ తెలియజేస్తున్నారు. కొంతమంది అయితే తమన్నా లుక్‌తో కాదు టాలెంట్‌తో ఎదిగింది. మేకోవర్ కావడం ఆమెకు చాలా చిన్న విషయం అంటూ సపోర్ట్ చేస్తున్నారు. తమన్నాపై కొందరు పనిగట్టుకుని బాడీ షేమింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడుతున్నారు. తమన్నా ఇటీవల నటించిన సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఏవి కూడా ఆమె కెరీర్‌కు అంతగా కలిసి రాలేదు. దీంతో ఏదైనా సినిమా కోసమే ఆమె ఇలా లుక్ మార్చి ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్న తేడా లేకుండా అన్ని భాషల్లోనూ హీరోయిన్‌గా అదరగొట్టింది మిల్కీ బ్యూటీ తమన్నా. స్త్రీ 2 లో చేసిన ఐటెమ్ సాంగ్ లో తమన్నా అందచందాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. ఇటీవల అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2'లోనూ ఐటెమ్ సాంగ్‌తో మెరిసింది.

## ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో ముగింపు దశకు చేరుకుందిటాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహిoచబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

# బిగ్ బాస్ నుండి మరో ప్రోమో విడుదల

## ఈ సారి హౌజ్‌లోకి సామాన్యులకి ఛాన్స్.. ఎలా అంటే



మరి కొద్ది రోజులలో తెలుగులో బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం కానుంది. ఎప్పుడా ఎన్నడా అంటూ ఎదురు చూస్తున్న అభిమానులకి షోపై మరింత ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ కింగ్ నాగార్జున హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఈ షోకు సంబంధిoచిన ప్రోమో ఇప్పటికే ఒకటి విడుదల కాగా, తాజాగా నాగ్ మరో భారీ అప్‌డేట్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఇప్పటివరకూ సెలబ్రిటీలు, టీవీ ఆర్టిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకే ఈ హౌస్‌లోకి ఎంట్రీ లభించేది. కానీ ఈ సారి మాత్రం బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సాధారణ ప్రజలకు కూడా అవకాశం ఇవ్వబోతున్నట్టు షో నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ అవకాశాన్ని అందుకోవాలంటేవెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావాలి. పేరుతో పాటు మొబైల్ నంబర్ వేరిఫై చేసిన తర్వాత, "మీరు బిగ్ బాస్ హౌస్‌లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?" అనే విషయాన్ని వీడియో రూపంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. షార్ట్‌లిస్ట్ అయిన వారికి సెలెక్షన్ ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నాగార్జున మాట్లాడుతూ, "ఇప్పటివరకు మీరు బిగ్ బాస్‌ను ఎంతగా ప్రేమించారు! ఆ ప్రేమకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనిపించింది. ఈసారి సెలబ్రిటీలు మాత్రమే కాదు%ౌ% మీరు కూడా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. తలుపులు తెరచి మీ కోసం ఎదురు చూస్తున్నాయి%ౌ% రండి!" అంటూ వెల్లడించారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల విడుదలైన ప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ, "ఆటలో అలసిపోంఘనవారికి గెలుపు సాధ్యం కాదు. ఇది చదరంగం రణరంగం!" అంటూ బిగ్ బాస్ 9పై ఆసక్తి పెంచారు. గతంలో బాలకృష్ణ లేదంటే విజయ్ దేవరకొండ హోస్ట్ చేస్తారనే వార్తలు వచ్చినా, చివరికి నాగార్జునే మళ్లీ ఈ సీజన్‌ని హోస్ట్ చేయబోతున్నారు. ఈ సీజన్ కోసం ఇప్పటికే పలువురు టీవీ యాక్టర్లు, సినిమా స్టార్స్, పాపులర్ సోషల్ మీడియా ఫిగర్స్‌కు అవకాశం దక్కినట్టు తెలుస్తుంది. ఒప్పందాలు ఖరారైన తర్వాత అధికారిక లిస్టు రాబోతోందని తెలుస్తోంది. ఇప్పుడు సామాన్యులకు కూడా చోటు లభించబోతుండటంతో ఈ సీజన్ మరింత ఇంట్రెస్టింగ్‌గా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఇది నా రేంజ్.. ఐదు నిమిషాలలో క్రియేట్ చేసిన పాటని హాలీవుడ్ వాళ్లు కాపీ కొట్టారు



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, కొత్త టాలెంట్‌కు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ కొత్త ప్రొడక్షన్ హౌజ్‌ని ప్రారంభించారు. ఈ వేడుకను హైదరా బాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి యువ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన దేవి శ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ, తన సంగీత ప్రయాణానికి సంబం ధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను పంచు కున్నారు. "ప్రతి ఒక్కరికీ ఫెయిల్యూర్ అనేది తప్పకుండా ఎదురవుతుంది. కానీ క్లాప్ కొడుతున్నప్పుడు, మన ఎనర్జీని అస్సలు తగ్గించకూడదు. నా స్టూడియోలో కూర్చుని ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా మావ' పాటను హాలీవుడ్‌లో ఎవరో కాపీ చేశారు," అని చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు కాని ఆనందంగా అనిపించింది. ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా ఒక ఇండియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఐదు నిమి షాల్లో ట్యూన్ చేసిన పాటను హాలీవుడ్‌లో కాపీ కొట్టారు అంటే .. అది మన స్థాయిని వాళ్లే నిరూపించారు. ఇప్పుడు వారిపై కేసు వేయాలా వద్దా అనేది ఆలోచిస్తున్నా అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాలీవుడ్‌లో దేశి శ్రీ పాట కాపీ వ్యవహారం ఇండస్ట్రీలో చర్చనీ యాంశంగా మారింది. అయితే ఆ హాలీవుడ్ చిత్రం ఏది? ఏ పాటలో ఇది జరిగింది? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు. దేవి శ్రీ ప్రసాద్ దీని గురించి రాబోయే రోజుల్లో మరింత క్లారిటీ ఇవ్వొచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీత ప్రయాణం గురించి చెప్పాలంటే 20 ఏళ్ల వయసులో 'దేవి' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, మొదటి సినిమాతోనే తన టాలెంట్‌ను నిరూపించాడు. ఆ తర్వాత వెనతిరిగి చూసుకోకుండా వరుసగా బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ అందిస్తూ, టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలలోనూ తనదైన ముద్ర వేసుకున్నాడు. 'పుష్ప' సినిమా ఆల్బమ్ అతనికి పాన్ ఇండియా స్థాయిలో పేరు తీసుకువచ్చింది. డీఎస్పీ పాటని హాలీవుడ్ కాపీ కొట్టింది అంటే తెలుగు సంగీతానికి అంతర్జాతీయంగా గుర్తింపులభించినట్టేననిఅభిమానులుభావిస్తున్నారు

# ఆస్కార్ కమిటీ సభ్యుడిగా కమల్..

# ఏపీ డిప్యూటీ సీఎం ప్రశంసలు



టాలీవుడ్ దిగ్గజం కమల్ హాసన్‌ని ఆస్కార్ అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా నియమించిన విషయం తెలిసిందే . ఎన్నో దశాబ్దాలుగా భారతీయ సినిమా రంగంలో అనేక అవార్డులు, జాతీయ, రాష్ట్ర, ఫిలింఫేర్ అవార్డులు గెలుచుకున్న కమల్ హాసన్‌కి ఈ గౌరవం దక్కడం పట్ల అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు స్వాగతిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం.. పవన్ కళ్యాణ్ కూడా కమల్ హాసను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ క్షణం భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమైన క్షణం అంటూ పవన్ సంతోషం వ్యక్తం చేశారు. కమల్ హాసన్ కేవలం నటుడు మాత్రమే కాదు, మంచి ఫిలిం మేకర్ అని అన్నారు. రచన, దర్శకత్వం, నిర్మాణం, పాటలు సహా సినిమాలోని ప్రతి అంశంపై ఆయనలో ఎంతో నైపుణ్యం ఉంది. కమల్ హాసన్ ఆరు దశాబ్దాల విశిష్ట కెరీర్‌ను ప్రస్థావిస్తూ, పవన్ ఆయనను నిజమైన కళాఖండంగా అభివర్ణించడం జరిగింది. మిస్టర్ హాసన్ ప్రభావం జాతీయ సరిహద్దులకు మించి విస్తరించింది. నటుడిగా, కథకుడిగా , దర్శకుడిగా ఆయన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, దశాబ్దాల అనుభవం భారతీయ సినిమా సహా ప్రపంచ సినిమాపై శాశ్వత ప్రభావాన్ని చూపిందంటూ పవన్ కళ్యాణ్ ప్రశంసా పత్రంలో రాసుకొచ్చారు. ఇక కమల్ హాసన్‌తో పాటు ఆయుష్మాన్ ఖురానా కూడా ఆస్కార్ అకాడమీ సభ్యులలో ఒకరిగా ఎంపికయ్యారు. ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తాజాగా విడుదల చేసిన 2025 సభ్యత్వ జాబితాలో వీరిద్దరికీ చోటు దక్కడం విశేషం. భారతీయ సినీ రంగానికి ఇది మరింత గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, ఈ ఇద్దరు నటుల ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిందని పలువురు కామెంట్స్ చేశారు. వీరితో పాటు స్టార్ డైరెక్టర్ పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా అస్కార్ అకాడమీకి ఎంపికయ్యారు. ఈ జాబితాలో మొత్తం 534 మందికి సభ్యత్వ ఆహ్వానం అందగా, అందులో 19 విభాగాలకు చెందిన నిపుణులకు చోటు దక్కింది. కొత్తగా ఆహ్వానం పొందిన వారిలో 41 శాతం మహిళలు ఉన్నారు. వచ్చే ఏడాది మార్చి 15న ఆస్కార్ అవార్డు వేడుక జరగనుంది

# నాగ చైతన్యకు ఐదు కథలు చెప్పా.. కానీ



టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోగా కెరీర్ ను మొదలపెట్టిన వెంకీ.. తొలిప్రేమ సినిమాతో డైరెక్టర్‌గా మారిన వెంకీ అట్లూరి.. మొదటి సినిమాతోనే భారీ విజయాన్నిఅందుకున్నాడు. ఇక ఈ సినిమా తరువాత వెంకీ నాలుగు సినిమాలు తెరకెక్కించాడు. మిస్టర్ మజ్ను, రంగ్ దే, సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో ఇండస్ట్రీలో తనకంటూ ఒక మంచి పేరును తెచ్చుకున్నాడు. ముఖ్యంగా సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వంద కోట్ల క్లబ్ లో చేరాడు. ఇక ప్రస్తుతం వెంకీ.. సూర్యతో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమా ఈమధ్యనే పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకొని సెట్స్ మీదకు వెళ్ళింది. ఇక సూర్య సినిమా తరువాత వెంకీ .. నాగ చైతన్యతో ఒక సినిమా చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక తాజాగా వెంకీ అట్లూరి ఒక ఇంటర్వ్యూలో నాగ చైతన్య గురించి చెప్పుకొచ్చాడు.' మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. తొలిప్రేమ దగ్గర నుంచి లక్కీ భాస్కర్ వరకు అన్ని కథలను చైకు వినిపించాను. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక, వేరే ఇతర కారణాల వలన మేము కలిసి పనిచేయలేదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. ఇక దీంతో వీరి కాంబోలో ఒక సినిమా వస్తే బావుంటుందని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ వార్త విన్నాక కొంతమంది మంచి ఛాన్స్ లను వదులుకున్నాడు. ఆ సినిమాలు చేస్తే ఇప్పటికే స్టార్ హీరో అయ్యిపోయేవాడు అని అంటుండగా.. ఇంకొందరు మంచి పని అయ్యింది.. లేకపోతే హిట్ అయ్యే నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. ఇక దీంతో వీరి కాంబోలో ఒక సినిమా వస్తే బావుంటుందని సినిమాలు కూడా ఫ్లాప్ అయ్యాయి అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక చై కెరీర్ గురించి చెప్పాలంటే తండేల్ లాంటి హిట్ తో జోరు పెంచేసిన చై .. ప్రస్తుతం విరూపాక్ష సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవ్వనుంది.

## ఈ నగరానికి ఏమైంది' సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించిన తరుణ్ భాస్కర్




టాలీవుడ్ యువ దర్శకుడు 'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది', 'కీడా కోలా' వంటి విభిన్న చిత్రాలతో తనదైన ముద్ర వేసిన తరుణ్ భాస్కర్ చాలా రోజులకు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. తన కెరీర్‌లో మర్చిపోలేని చిత్రంగా నిలిచిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకు సీక్వెల్‌ను తీసుకురాబోతున్నట్లు ప్రకటించాడు. ఈఈ రిపీట్ అంటూ రాబోతున్న ఈ చిత్రంలో ఫస్ట్ పార్ట్‌లో నటించిన నటులు విశ్వక్ సేన్‌తో పాటు అభినవ్ గోమఠ, సుశాంత్ రెడ్డి, వెంకటేశ్ కాకుమన్ ఈ సినిమాలో కూడా లీడ్ రోల్స్‌లో నటించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై దగ్గుబాటి సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మించబోతున్నారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఫస్ట్ పార్ట్‌కి ఉన్న విపరీతమైన పాపులారిటీ ఉండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.